కృష్ణం వందే జగద్గురుమ్

అచల బోధ హిందూ మతం కాదు

అను

పరిపూర్ణ తత్వ ప్రకాశిక

నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా అల్లూరు పురనివాసియగు

నరిసెట్టి పిచ్చయ్య గారిచే

రచించబడినది.

ముద్రణ కర్త :

వడ్డెపల్లి వాసుదేవరావు

డిప్యూటి ఎక్జిక్యూటివ్ ఇంజనీరు. రిటైర్డు 61835

ఇం. నెం. 11-25-73/1 [ఫోన్ : ~~25135~~]

కొత్తవాడ వరంగల్ - 506012.

ఆగష్టు 1991

వెల రూ. 4-00

కృష్ణం వందే జగద్గురుమ్

అచల బోధ హిందూ మతం కాదు

పరిపూర్ణ తత్వ ప్రకాశిక

నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా అల్లూరు పురనివాసియగు

నరిసెట్టి పిచ్చయ్య గారిచే

రచించ బడినది.

ముద్రణ కర్త :

వడ్డెపల్లి వాసుదేవరావు

డిప్యూటి ఎక్జిక్యూటివ్ ఇంజనీరు. రిటైర్డు

ఇం. నెం. 11-25-73/1 (ఫోన్ : 25135)

కొత్తవాడ, వరంగల్ - 506012.

ఆగష్టు 1991

వెల రూ. 4-00

పరిపూర్ణ తత్వ ప్రకాశిక
ప్రథమ ముద్రణ 2-11-1922
ద్వితీయ ముద్రణ ఆగష్టు 1991
ప్రతులు : 500
వెల రూ. 4-00

ప్రతులకు :
వడ్డెపల్లి వాసుదేవరావు
ఇం. నెం. 11-25-73/1
కొత్తవాడ, వరంగల్-506012
ఫోన్ : 25135

ముద్రణ :
ధనలక్ష్మి ప్రింటింగ్ ప్రెస్
రాధికా థియేటర్ ప్రక్కన, గిర్మాజీపేట,
వరంగల్ - 506002.

ఈ గ్రంథ ముద్రణకై త్యాగముచేసిన వారు



శ్రీ వడ్డెపల్లి వాసుదేవరావు
కొత్తవాడ, వరంగల్-506012.

లెండు!   మేల్కొనుడు!!

సత్యమేవ జయతే   ధర్మో రక్షతి రక్షితః

మోక్షం^{2} = పరమాత్మ $\xleftarrow{1}$ జీవుడు $\xrightarrow{1}$ ప్రకృతి^{2} = బంధం

(నిత్యమగు కోరిక)   (అనిత్యములగు కోరిక)

కృష్ణం వందే జగద్గురుమ్

2 = హద్దు, LIMIT.   1 ⟶ TENDS TO.

ఒక ప్రక్క వాలుట.

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః

తత్ర శ్రీర్విజయో భూతిర్ధ్రువా నీతిర్మతిర్మమ. భ. గీ. 18-78

V. V. రావు

A5

ఓం

ముందు మాట

ఈ గ్రంథము సుమారు 70 సం॥ల క్రితమే అచ్చయినది. ఎంతో ఉపయోగకరమైన ఈ పుస్తకాన్ని ముద్రించి ప్రజల ముందుంచిన యుక్తాయుక్తములు విచారించుకొనుటకు వీలుగా యుండిన బాగుండునని కొద్ది పుస్తకములు వేయించినాము.

నేను 1976 నుండి 1984 వరకు శ్రీ దయానంద పొన్నాల రాజయోగిగారి వద్ద వారి శిష్యుడనై నేర్చుకున్న అచల బోధ, అనుసరించిన వారి సాంప్రదాయ పద్ధతి వలన శుద్ధమగు శ్రీ శివరామ దీక్షితుల వారి అచల బోధతోపాటు ఈ గ్రంథములో సూచితమగు నేటి అచలబోధ సాంప్రదాయకుల పద్ధతులన్నియు అనుభవములోనికి వచ్చినవి. ఈ అచల బోధ సిద్ధాంతం అవైదికమని, ఏ ప్రాణికి పునర్జన్మ ఉన్నదని అంగీకరించలేదని, శూన్యమతము, నాస్తికమతము అనుటయే గాక బౌద్ధమత సిద్ధాంతమని తెలుసుకొనుటకు ఎన్నియోవ్యయ ప్రయాసలకు, మానసిక, శారీరక నష్టకష్టములకు లోనుగా వలసి వచ్చినది.

అచల బోధలో చేరిన వారికి చేరదలచుకున్న వారికి శ్రీ నరిసెట్టి పిచ్చయ్యగారిచే రచించబడిన ఈ పరిపూర్ణతత్వ ప్రకాశిక అనే గ్రంథము పూర్తిగా వాస్తవమగుటయేగాక తప్పకుండా చదివి అర్థం చేసుకోదగినది, నేటి అచలులు లేదా పరిచ్ఛన్న

బౌద్ధులు తాము వేసుకున్న వైదికమత ముసుగును తొలగింప జేసి అచలబోధ సిద్ధాంత యధార్థ స్వరూపాన్ని, దాని సిద్ధాంతుల యధార్థ స్వరూపాన్ని బయటపెట్టిన ఈ గ్రంథం అచల బోధ బాధితులను ఉపశమనాన్ని కలిగించి, విముక్తుల చేసి పునరుజ్జీవితుల గావించగలదని సమస్త ప్రజలకు సవినయముగా మనవి చేయుచున్నాము.

అచలబోధ సిద్ధాంతం, మరియు ఈ గ్రంధ వివరం వస్తు నిశ్చయంగా నేను బోధింపగలను.

జీవిత కాలాన్ని వృధా చేసుకోకుండా నిజం తెలుసుకొని ఆశించిన ఫలితాన్ని వ్వగల మార్గం పెద్దల వలన తెలుసుకొని నడుచుకుంటే మంచిది.

"లోకాస్సమస్తా సుఖినో భవన్తు"

తేది. 2-8-1991 వడ్డేపల్లి వాసుదేవరావు
కొత్తవాడ
వరంగల్ - 506012

A) ·

ఓం

శ్రీమదఖండ సచ్చిదానంద పరబ్రహ్మణేనమః.

పీఠిక

మతము! అహా యెంతటి సౌఖ్యదాయకపదము!

మతము లేనిది జాతియే లేదు. ప్రపంచమున జన సముదాయములకు సుఖావహమైన మార్గముగదా మతము!! మతము విడనాడిన జాతికి నధఃపతనమే గదా! ప్రపంచకల్యాణాభివృద్ధి సూచకముగదా మతము!! తమ యునికికిని తమకు దృగ్గోచరమగు సర్వ పదార్థయుక్తమగు సృష్టికిని గారణముం దెలిశికొనజేసిన ప్రయత్నమే గదా మతము! అద్దానికంటె విలువగల దెందైనను గలదా! మతముం గోలుపోయి యెన్ని జాతులధఃపతనమైనవి, మతమువిశై యెన్ని జాతులు నశించినట్లగపడి, నూతన పరిస్థితుల నూతన కళల దేఱరిల్లినవి.

ప్రపంచములోని మతములలో నెల్ల నతి ప్రాచీనమైనది హిందూమతము. ఇతర మతములకును నమమ్మహా సంస్థకును గల భేదములలో నెల్ల ముఖ్యమైనది, నద్దాని పరమత సహనము, సామరస్య భావము, అనాదిగా మన దేశమున నమష్ఠింపబడుచున్న నీ మతమూల సూత్రము లెట్టి మహనీయులచే నిర్ణయింపబడినవో గాని కాలక్రమమున మన దేశమున జన్మించియో లేక ప్రవేశించియో దాని నెదుర్కొనిన సర్వమతముల దాడికోర్చి వన్నెవాయక, తత్తన్మూల సిద్ధాంతముల దనయందు గనపరచి, యనూన విభవాళియుక్తయ

గుచు. సర్వమతములకును మాతగా వెలయుచున్నది. కావుననే హిందూమతమును నొకమతమని నుడువుటకంటె నానాసేశ్వర మతముల సిద్ధాంత కేంద్రస్థానమగు నొకగొప్ప సంస్థయనుట తప్పుగాదు. ఇంతియగాక యితర మతములబోలె, మతాంతరముల నధిక్షేపింపక, వానిలోని యుత్తమ భాగముల గౌరవించి, మానవ కళ్యాణాభివృద్ధి యందవి గావించిన సేవను పరిగణించుట హిందూమతముయొక్క యుదారస్వభావమును, విశాల హృదయమును, వేనోళ్ళ జాటుచున్నవి. ఇంకను మనదేశమున, నాచరింపబడుచు భిన్నములుగదోచు నంతర మతములగూడ, సమన్వయింప జేసికొనుట కెన్నియేని సావకాశములందుండుట నామతముల పురుషుల దీర్ఘదృష్టియు ష్పక్షపాతనిమును వెల్లడించుచున్నది.

బౌద్ధమతము మనదేశమున విశేషవ్యాప్తి జెందుటకు, దన్మతమునకు జెందిన, యహింస, అస్తేయ, సత్య బ్రహ్మచర్యాదులగు, నైతిక వ్రతానుష్ఠానమును, సర్వమానవ సమత, స్థాపనరూపమగు వర్ణాశ్రమ రాహిత్యతయు విశేషముతోడ్పడెనని చెప్పక తప్పదు. తన్మతక్షీణతకుంగూడ నందలి నిరీశ్వర వాదమే ప్రబలకారణమని నొక్కిచెప్పవచ్చును. హిందూమతము తనకు జెందిన భిన్నరూపముల సమన్వయించు కొనినదిగాని, సర్వనైతిక మార్గయుక్తములయ్యు కార్యరూపమగు సృష్టికి, కారణరూపమగు నీశ్వరు నంగీకరింపని మతములకు గర్భనిర్భేదకమగు శత్రువుగ నేర్పడినది. కావుననే యట్టి నిరీశ్వరమతములు మన దేశమున వాని ఘనతను కోలుపోయినవి.

A9

ప్రస్తుత కాలమున, ముఖ్యముగ నాంధ్రదేశముల, విశేష వ్యాప్తిగాంచియుండు పరిపూర్ణమతము, నామయుక్తమగు శూన్యమతముగ దోచుచున్నది. ఈ విషయ మీ గ్రంథమున విపులముగ జర్చింపబడి యున్నది. వీరి మూలసూత్రములం బట్టి వీరు ప్రచ్ఛన్నబౌద్ధులుగఁ దోచినను, వీరు సర్వనైతిక మార్గవిహీనులగుట. స్వోదర పోషణాభిలాషులును, స్వీయ సుఖార్థనాసక్తులును, స్వార్థపరులునగు బౌతికు లనుటెంతయు సమంజసము. వీరాచరించు ధర్మములును పరులనాచరింపజేయు ధర్మములును లేనేలేవు కావున వీరు లోక కల్యాణమునకుఁ దోడ్పడుటగాని కృషిసల్పుటగాని మృగ్యము వీరికి కర్మాకర్మ, ధర్మాధర్మ, పుణ్యపాప వివక్షతలేకబోవుట వీరు స్వోదరపూరణ పరాయణులనియు, వీరు ప్రపంచ కల్యాణమునకు దోడ్పడు టటుండ, సర్వ మానవ సౌఖ్యమానుల గుచుమితిలేని ఐహిక సుఖములం దులదూగుటకు ఏర్పడిన మతరూపకమగు నొక వన్నుగడయనయుదోచును. వీరికి వ్యావహారిక, ప్రాతిభాసిక, పారమార్థికావస్థలు లేవు. వీరి పరమార్థమే శూన్యమగు పరిపూర్ణము. వీరు నిజస్థితిని లేనివారు. ఇక పాపపుణ్యములేమి! మానవకల్యాణమేమి!!

నిరీశ్వర వాదసహితమయ్యును బౌద్ధమతము నీతిమార్గ మిళితమైనది. కావున నది మనదేశమున విశేషకాలము సర్వ జనాదరణముం బడసినది. ఈ యచలమత మన్ననో కార్యా కార్య, పాపపుణ్య వివక్షత లేనిది. దీని నిజస్వరూప విషయ మగు నజ్ఞానము దీని వ్యాపకమునకు దోడ్పడినది. దీని స్వస్వ రూప ప్రచ్ఛన్నతగాక, దీని ప్రస్తుత, వేదాంతనామసహితమగు

కృత్రిమ రూపమును, దీనికిఁ గొప్పప్రాపుగ నేర్పడినది "హిత బోధ" యందు బ్రహ్మశ్రీ, వేదమూర్తులగు వేమూరు లక్ష్మయ్యగారీభావమును మననమునం దిడికొని, యిది గోచర్మాంబరధారియగు బౌద్ధవ్యాఘ్రమని, నుడివియున్నారు. ఈ మార్గానుయాయుల గురుపాదపూజలు, గురుమూర్తి పూజలు, తత్సందర్భ నిర్బంధ, మద్యపాన, పల్యలభక్షణంబులు, వీరును వైష్ణవ సంప్రదాయయుతులగు రామానుజ కూటస్థుల మార్గముల ననుకరించిరాయని సందేహింప జేయుచున్నవి. కావున వీరును వారిబోలె బౌద్ధుల నుండి ప్రత్యేకించుకొనిన, నొకతెగ యనిగూడ ననుమానింప వలసి వచ్చుచున్నది

దీని కృత్రిమ వేషమును, పామరజనుల మూఢవిశ్వాసమును, దీని రహస్యబోధనమును. మన పండితజనుల. నలక్ష్యసూచకమగునుదాసీనతయు నాంధ్రదేశము నింత దుస్థితికిఁగొని వచ్చి, మతముపేర, జనుల నవినీతిపరుల గావించుటయుపరమ పవిత్రమగు వేదాంతము నొక బూటకముగ మార్చివేయుటయు దటిస్థించినది. ఇప్పటికే విశేషకాలము దడయుట సంభవించినది, ఇక దడయుట పాడిగాదు. నాశహేతువు- అనర్థమునకు మూలము.

ఈ మార్గస్థులకు జెందిన మూల సూత్ర విమర్శనము ప్రస్తుత మపేక్షణీయముగాదు. వీరి కృత్రిమ రూప విమర్శనమును, వీరి నిజస్వరూప ప్రకాశమును ప్రథమ కర్తవ్యములు ఇట్టి కార్యమునకుఁ బూనుకొనినవారు శ్రీయుతులు వేమూరు లక్ష్మయ్యగారు. వీరి కార్యము ప్రాతిపదిక మతవచ్చును. వీరి

A 11

"హితబోధ" తత్కార్య స్వరూపము, వీరు బహుక్లుప్తముగ విచారించియుండుట ప్రథమ ప్రయత్నమగుటచే గాబోలును. వీరీ పనికై యీ యచల పరిపూర్ణుల యుద్గ్రంథముల నామూలాగ్రముగ బఠించి తత్ఫలముగ "హితబోధ" నాంధ్రమహాజనుల కర్పించి కృతకృత్యులై వారి కృతజ్ఞతకుఁ బాత్రులై, ప్రస్తుత గ్రంథకర్తలగు శ్రీయుతులు నరిశెట్టి పిచ్చయ్యగారికి మార్గదర్శకులైరి. వీరును తమ గ్రంధమున అచల పరిపూర్ణుల విశేషముగ విమర్శించక పోయినను, వారి సిద్ధాంతములను, తదంతర్భూతభావములను విపులముగ జర్చించి యున్నారు. ఇంతియగాక పరిపూర్ణ మతస్థులలోని మతాంతరులను, ఆమూల సూత్రములకే చేయఁబడిన యర్థభేదములును, భావభేదములును, బహు సులభశైలిని పామరజన సుబోధకముగఁ దెలిపియున్నారు గనుక వీరి గ్రంథములోని భాషయందలి లోపములుగాని వ్యాకరణాది దోషములుగాని, లెక్కింపనవసరముండదు. వీరు మాతృదేశమునకు గావించిన మత విషయకమగు సేవ యెంతయు ప్రశంసనార్హము. ఇందుకు పై కార్యమాంధ్ర విద్వద్వరేణ్యుల చేతిలో నున్నది.

అల్లూరు.
1923-వ సం॥
జనవరి నెల.

ఇట్లు,
సర్వ ముముక్షుజన విధేయుఁడు.
వేదం శీతారామశాస్త్రి

ఓం

సచ్చిదానంద పరబ్రహ్మణేనమః

పరిపూర్ణతత్వ ప్రకాశిక

సకల చరాచరాత్మకమగు ప్రపంచ సృష్టికి మూలతత్వమును దెలిసికొన ప్రయత్నించిన మానవుని మనోనిర్దేశమగు విషయ సముదాయమునే మతమని వ్యవహరింతురు. అది దేశకాల పరిస్థిత్యనుగుణముగా ననేకులచే ప్రయత్నించబడిన దగుటచే భిన్నరూపములు పొందుటకు కారణమైనది. అందుమన హిందుమతమున కాధారమగు విషయ సముదాయమును వేదములందురు. అవి యతి ప్రాచీనములగుటటుండ, స్వయంభువులనియు మనవారు జెప్పుదురు. ఈ వేదముల నాధారముగా గొనిననే కసేశ్వర భిన్నమతము తేర్పడినవి. ఏవేని వేదభాహ్యములుగాగాని నిరీశ్వర మతములుగా గానియుండెనేనివానిని దూష్యమతములందురు అనేక సుగుణ సంపత్తిగలదైనను వేదబాహ్యమగు నిరీశ్వర మతమగుట వలన బౌద్ధమతముమన వారిచే దూష్యమత మనబడుచున్నది. ఈ పరిపూర్ణమతము, వేదబాహ్యమను నిరీశ్వర వాదయుతమును నగుటచే దీనినే వేదబాహ్యము నిరీశ్వర వాదమును జేయు సుగుణరాశిని గోల్పోయిన బౌద్ధ మతమనియు, నీ మార్గస్తులు నచల పరిపూర్ణులను పేరుతో నాంధ్ర దేశమున ప్రబలియున్నారనియు వారు

వేదాంతుల ప్రస్థానత్రయ ప్రత్యామ్నాయముగా గ్రంథ త్రయ మేర్పరచికొని వానికి తమ మత గ్రంథములలో నెల్ల నున్నత స్థానమిచ్చి నెక్కుడు గౌరవించుచున్నారనియు వీరు వేదాదుల ప్రామాణ్యముగా నంగీకరించక వేదాంతులమని వ్యవహరించు కొనుచున్నారనియు. బ్రహ్మశ్రీ వేమూరు లక్ష్మయ్యగారు. తమ "హితబోధ" యను గ్రంధమునందు వివరించియున్నారు. ఈ పరిపూర్ణ, బౌద్ధ, మతములకు గల సంబంధము బోధపడుటకై నీయామతముల మూలసూత్రముల నొకచోట గూర్చుటయు నీ మతము వేదాంతము నధిక్షేపించి స్వసిద్ధాంత నిర్వాహణము జేసికొనుటయు జూపుట మా ప్రస్తుత కర్తవ్యము.

హితబోధ యందు "అనంతోపనిషత్తు" "పరిపూర్ణబోధ సిద్ధాంత శిరోమణి" "శుద్ధనిర్గుణతత్వ కందార్థదర్పణ"లను నవి యుచల పరిపూర్ణుల మూలగ్రంధములని జెప్పబడి యున్నవి. అవిగాక నింకను గద్యపద్యగేయ రూపకములగు గ్రంథము లనేకము లున్నవిగాని నవన్నియు పై గ్రంథ త్రయములోని విషయములను విపులముగా వించి పామరజనోప యోగమునకై నవీనముగ దశార్ణానుయాయులగు నాధుని కులచే కల్పింపబడినవిగాని స్వతంత్రములుగావు కావున వాని విషయమయిన చర్చ యిట నప్రస్తుతమని తలంచెదము. ఈ మార్గస్థులకు మూలపురుషుడని తెలియవచ్చెడి శివరాను దీక్షితుల వారిచే రచింపబడి యచలగ్రంధమును పేరుతో నొప్పు గ్రంధమించుక ప్రస్తావార్హమైయున్నది హితబోధయందు

ప్రస్థానత్రయ ప్రత్యామ్నాయ గ్రంధములుగా నుదహరింపఁ బడిన వానిలో "శుద్ధనిర్గుణతత్త్వ కందార్థదరువులు" పరిపూర్ణ బోధ సిద్ధాంత శిరోమణికి పద్యరూపకమయిన పరివర్తనమే గాని స్వతంత్రమగు మూలగ్రంధము కాదు. కావున వీరి ప్రస్థానత్రయమునుండి దానిందీసివైచి తత్ స్థానమున నీ యచల గ్రంధమును చేర్పుట యుక్తముగ దోఁచెడిని.

పై గ్రంధ త్రితయమునందు అనంతోపనిషత్తు వీరి యుద్గ్రంథమని పరిగణింపబడుచున్నది వేదాంతుల శృతులందు వలె నిందు స్వరాదినియమము లుండునట్లు లేదు అయినను వీరు పై గ్రంధమును శృతి రూపకమైనదని నుడువుచు దానినే సర్వోత్కృష్టముగ నెంచుచున్నారు వేయేల ఈ గ్రంధమే వీరి సిద్ధాంతమున కాటపట్టు. వీరి మూల మంత్రత్రయములగు ద్వాదశాక్షరీ – షోడశాక్షరీ – పంచదశాక్షరులకు పుట్టినిల్లు – నీ మంత్రభావార్థములకు నిదియే పట్టుగొమ్మ. పంచదశాక్షరీ మంత్రము షోడశాక్షరికి నుదహరణముగాని మూల మంత్రము గాదు. కావున ద్వాదశాక్షరీ షోడశాక్షరీ మంత్రములే వీరి సిద్ధాంతమున కాయువు పట్టులు. అచల గ్రంధమును పరిపూర్ణ బోధ సిద్ధాంత శిరోమణియు ననంతోపనిషత్తు నందలి మంత్ర భావార్థములను విపులపరచు గ్రంధములు.

ఇకను వీరి బోధ కాదారభూతమైన మూలమంత్రముల యథాక్రమముగ విచారింతము,

"అయంవ్యర్థం బాహ్యకోపీనభవతి" ఇయ్యది వీరి ద్వాదశాక్షరి మంత్రము. ఈ పై మంత్రమునే వీరిలో కొందరు. "అయంవ్యర్థ బాహ్యం కోపీనభవతి" యనిగూడ నుడువు చున్నారు ఈ మంత్రమున పండ్రెండక్షరము లుండుట దీనిం జదువగనే గోచరించును. కావున వీరు దీనిని ద్వాదశాక్షరి యనుట సార్థకముగనున్నది, బహుశః ఇది వీరిలోఁ బండిత జనుల కుద్దేశింపబడి యుండును. కాదేని "ఈ త్తది బట్టబయలు యేమీలేద"ని, సంస్కృతము నుండి తెనుఁగునకుఁ బరివర్త నము జేయబడుటకు కారణము గన్పింపదు. ఈ పై పరివర్తన మునే పామర జన ద్వాదశాక్షరి యనవచ్చును.

"మూలభావ మిదంజ్ఞాతం శరీరం కిమునాస్తిహి" ఇయ్యదియే షోడశాక్షరీమంత్రము. ఇందలి యక్షరసంఖ్యయే పై నామమును సార్థకపరచుచున్నది ఈ మంత్రభావమునుఁ గూడ "మూలములేని గుర్రెగేశరీరం యేమీలేద'ని తెనుగు భాషయందు పదునా రక్షరములలో నిమిడ్చి పామరులకై యుద్దేశించియున్నారు. మూడవదయగు పంచదశాక్షరీయంత ముఖ్యమైనది గాకపోయినను దానినిగూడ పైమంత్రములతో జెప్పి యుండుటవలన దానింగూడ ప్రస్తాపించు టావశ్యక మగుచున్నది.

"స్వప్నే ప్రతీయమానాని రూపాణి యదాతథా" ఇందును పదునై దక్షరము లుండుటయె దీనినిఁ బంచదశా క్షరీ యనుటకుఁ గారణముగఁ దోచెడిని. "కలలో దోచిన

శరీరం యేలాగో అలాగే" యనునది పై మంత్రిభావ పరివర్తన రూపమగు నాంధ్రమంత్రము,

వీరి మూల మంత్రములగు ద్వాదశీ, షోడశీ, పంచదశాక్షరులకు మూలమేదియో వీరి గ్రంథములం గానిపింపదు. వీరికి వేదాదులయందు ప్రమాణబుద్ధిలేదు. (ఎఱుకే లేదంటే ఎఱుకచేత చేయబడిన వేదశాస్త్ర పురాణాదులు సత్యమా ? ప. శి. 92వ పుట) కావున నవి వేదములనుండి సంగ్రహింపబడినవిగావని నిరాఘాటముగం జెప్పవచ్చును. మతాంతరులగు మహమ్మదీయ క్రైస్తవులవలె దైవవాక్య సూచకములగు యుద్గ్రంథమును వీరి కుండునట్లుం దోచదు. కావున నివి స్వతంత్ర గ్రంథములపై నాధారపడి యుండలేదు. ఇవి యనుశృతముగ గురువునుండి శిష్యునకు బోధింపంబడినట్లు వీరి గ్రంథముల నుదహరింపబడియున్నది. కాని వీరిమూల పురుషుడగు శివరామదీక్షితులవారు తమకొక గురువు నంగీకరించి యుండలేదు. ఈ పరంపరలో నొకరగు భాగవతుల కృష్ణమదాసుగారు తమ శుద్ధనిర్గుణతత్త్వ కందర్థముల గ్రంథమునందు ఈ మతమును శివరామదీక్షితులవారు కల్పించి యెగజల్లినట్లు చెప్పియుండుటచేత నీ మతకల్పన కాధారభూతములగు నీ మంత్రములను వారే కల్పించిరనుట నిస్సంశయము. దీక్షితులవారు తమ కొక గురువు నంగీకరించక పోవుటయు పైభావమునే దృఢపరచుచున్నది. ఈ మార్గానుయాయులలో నాధునికులు దీక్షితులవారికి మునుపు బ్రహ్మ, వశిష్ట, సాందీప, శ్రీకృష్ణ, అర్జున, శ్రీధరాదులను తమ గురుపరంపరలోని వారుగ నుడువుచున్నారుగాని దీక్షి

తులవారున్ను కృష్ణమదాసుగారున్ను తమ గ్రంథములం దీ విషయముఁ జర్చింపకుండుటయు బ్రహ్మవశిష్టాదులు వేద ప్రామాణ్యము నంగీకరించిన వా రగుటయు నీమార్గానుయాయులు అట్టివారు గాకపోవుటయు చూడ నీపరంపర వీరిలో నాధునికుల స్వకపోల కల్పనమని యేర్పడుచున్నది. పై విషయములబట్టి, బౌద్ధమతస్థులు బుద్ధదేవుని వాక్యములనే ప్రమాణములుగ నంగీకరించినట్లు వీరుగూడ తమ మతకర్త యగు దీక్షితులవారి వాక్యములనే పరమప్రమాణముగా నంగీకరించుట యాశ్చర్య విషయముకాదు. కాని స్థూలదృష్టికి నీ మంత్రములు దీక్షితులవారి స్వకపోల కల్పనముగ దోచినను బ్రహ్మసూత్ర శంకరభాష్యమునందు బౌద్ధమత ఖండనమున జెప్పఁబడిన "నాభావ ఉపలబ్ధేః" "వైధర్మ్యాచ్చ న స్వప్నాదివత్" ఇత్యాదిపూర్వపక్ష సూత్రములను బట్టి యీ మంత్రములున్ను బౌద్ధసిద్ధాంత భావబోధకములని యేర్పడుచున్నది. ఈ మార్గానుయాయులు శ్రుతియుక్త్యనుభవ ప్రమాణముల నంగీకరించరు. వీరి యుక్తివాదము వీరికే దెలియవలయును. (ఉదాహరణము :- తాననగా జ్ఞానము, అదే బ్రహ్మమని మూఢులకు దృఢము. జ్ఞానమే బ్రహ్మమైతే సుషుప్తియందు ఎక్కడయుండెను. ఏమిగురైతెగెను. గనుక లేనేలేదు, ఇత్యాదులు, ప.శి. పేజి 112) ఇక వీరియనుభవ మనుభవాపేక్ష రహితము గనుక వీరిలోనే యొక రనుభవము మరియొకరికి గిట్టదు. అయిన ప్రత్యేక శిష్యులకుఁ ప్రత్యేక గురువుల యనుభవమునందు గౌరవబుద్ధి యున్నట్లు దెలిసెడిని, ఇంతయేల గురువాక్యముల నదక్షేపింపక యథా

క్రమముగా స్వీకరించువాడే శిష్యుడగుటకు నర్హుడు. (తప్పు గాని యొప్పుగాని గురువాజ్ఞ దాటనివాడే గురుపుత్రుడు ప. శి. పేజి 77) ఒక శిష్యుని యనుభవము మరొక శిష్యునికి గూడ నుండకపోవచ్చును. (యీ పరిపూర్ణులు పదుగు రొక చోట చేరినప్పుడు ఒకరినొకరు మెచ్చకపోవుటయు ఒకరిభావ మొకరికి గిట్టక వివాదపడుటయు పై పొచ్చుతన్నులాడుటయు నిందుకు దార్కాణము) వీరిబోధ సర్వమత రాహిత్యాచల బోధయగుటచే వీరికి సర్వమతములు హేయముగను సర్వ వాదములు కువాదములుగను దోచినను సూక్ష్మముగ విచా రింప వీరి సిద్ధాంతము అద్వైతసిద్ధాంతమునకు పూర్వపక్ష ముగను దన్మార్గమునకు ప్రత్యక్ష విరోధములుగను దోచును.

ఇక వీరి మూలమంత్ర నామస్వీకరణమును విచారింత ము. స్థూలదృష్టికి నీమంత్రములలోని యక్షరసంఖ్యయే వీని నామముల నిర్ణయించుటకు కారణ భూతములయినవని దోచు ను. కాని చూడఁజూడ వీని నామనిర్ధారణమందు సర్వజనా కర్షణ రూపకమగు మోస మిమిడియున్నట్లు విశదమగును. మంత్రశాస్త్ర విహితములై తదుపాసకులకు సర్వపురుషార్థ సిద్ధిని గలిగించుననుటయందు ప్రసిద్ధిజెందిన ద్వాదశీ, షోడశీ, పంచదశిత్యాది మంత్రముల నామ యథాస్వీకరణమే పై మంత్రముల నామములని నిరూఢిగ జెప్పవచ్చును. కాదేని వీరిలో నొక తెగవారి మంత్రములకే తమ మూలగ్రంథములో లేని న్యాసాదులం గల్పించి తమ శిష్యులకు బోధిం చియుండుటకు సహేతుకమగు కారణము గన్పింపదు.

ఇంతట వీరి మంత్రముల ప్రతిపదార్థములను, అందలి భావవిశేషములను విచారించితము. ఈ మార్గావలంబులలో గొందరు సదుద్దేశముననో దురుద్దేశముననో యజ్ఞానముననో తమ మూలగ్రంథములలో లేని సాంఖ్య తారకామనస్కము లనుందము బోదకు సాధనముగ స్వీకరించి పై మంత్రములకుం దదనుగుణ్యముగ భావార్థ కల్పనలు జేయుచున్నారు. ఈవర్గమువారినే సౌకర్యార్థము పరిపూర్ణులని యందము మరికొందరు పై వాని నొప్పికొనక సర్వము శూన్యమని తదనుగుణ్యముగా పై మంత్రములకు భావార్థములను జేయుచున్నారు. వీరినే శుద్ధపరిపూర్ణులని వ్యవహరింతము. ఇటున్నను పరమ సిద్ధాంతమున వీ రిరువురకు లేశమయినను భేదములేదు. ఉభయులును సర్వం పరిపూర్ణమందురు. ఈ పరిపూర్ణ లక్షణములనుం బైన విచారించెదము.

మూ. "అయం వ్యర్థం బాహ్య కోపీనభవతి."

మూ. "అయ్యం వ్యర్థ బాహ్యం కోపీనభనతి"

(అనిపాఠాంతరము)

ప. అయం-వ్యర్థం-బాహ్యః-కః-అపి-న-భవతి.

ప అయం-వ్యర్థబాహ్యం-కః-అపి-న-భవతి.

తె-మూ. ఉత్తది బట్టబయలు ఏమీలేదు.

తె-మూ. ఈ వుత్తబట్టబయలు ఏమిలేదు. (పరిపూర్ణులమంత్రము).

పరిపూర్ణులు.

టీ. అయం="అయమాత్మాబ్రహ్మ" యను మహావాక్యమునందు గల "ఇదం" శబ్దప్రతిపాదితమైన యహంకారప్రాణమన ఇంద్రియ సంఘాతమునకంటె లోపల స్వప్రకాశ అపరోక్షత్వములు కలిగి యుండెడి యాత్మ, యాధారత్వ సాక్షిత్వములచేత వర్తించుటవల్ల "ప్రత్యగాత్మ" యని యద్వైతులచే నేది నిర్దేశింపఁబడెనో యది.

వ్యర్థం=నిరుపయోగము

బాహ్యం=బ్రహ్మము (బాహ్యంబ్రహ్మేతినిశ్చితం)
(అనంతో పనిషత్)

"అయమాత్మాబ్రహ్మ" యను మహావాక్యమునందలి బ్రహ్మశబ్దముచే నుద్దేశింపబడి సర్వజగత్తునకు నధిష్ఠానంబును పరిపూర్ణాచల సచ్చిదానందాది లక్షణంబులనుంగల పరమాత్మయే పై బ్రహ్మశబ్దముచే సూచింపఁబడినది.

కోపీనభవతి=ఏమియులేదు.

తా. ప్రత్యగాత్మ, పరమాత్మాది, అంతర్బాహ్య పదార్థములు సర్వమునులేవు. (పరమాత్మ స్వరూపమైన బ్రహ్మమే లేదు గనుక ప్రత్యగాత్మయున్నూ పుట్టనేలేదు. ప-శి-పులు2)

శుద్ధపరిపూర్ణులు

ద్వి. టీ. అయం= ఈ

వ్యర్థబాహ్యం= నిరుపయోగమగు బ్రహ్మము

కౌపీనభవతి = తనేలేదు.

బ్రహ్మమే లేదుగనుక ప్రత్యగాత్మవిషయమై తలపెట్టనే పనిలేదని భావము

తృ. టీ. అయం = ఈ

వ్యర్థబాహ్యః= నిరుప యోగమగు బయలునవుండెడి

కః=బ్రహ్మము

అపి=అయినప్పటికిని

నభవతి = లేదు.

తా. బయలునవుండెడి బ్రహ్మములేదు.

చ. టీ. పై మంత్రమునకు నర్థముగా—ఇదితప్పు ఏమి లేదని మొదటిది మొరబెట్టుచుండు—

(శుద్ధనిర్గుణతత్వకందార్థదరువులు)

"ఇది" శబ్ద లక్ష్యార్థమైన దేదోయొకటి యున్నట్లును మిగత లేనట్లును చెప్పుచున్నారు.

మరికొందరు "ఈవుత్త బట్టబయలు, ఏమీలేదు" "ఉత్త దిబట్టబయలేమియులేదు" అనుటయుకలదు పై వీరిమంత్రమునందు తత్పదము లేదు త్వంపదములేదు. కావున పైన జెప్పబడిన మహావాక్యమేకాక "అహంబ్రహ్మాస్మి" "తత్వమసి" యను మహావాక్యములకుఁ గూడ వీరిచే పూర్వపక్ష ముద్దేశింపఁబడినది.

తమసిద్ధాంతమునకు మూలమగు పై మంత్రమువలన సర్వము శూన్యమని దృఢపడినది గనుక.

మూ. మూలాభావ మిదఁజ్ఞాతం శరీరం కిమునాస్తిహి.
ప. మూలభావం-ఇదం-జ్ఞాతం-శరీరం-కిము-నాస్తి-హి.

పరిపూర్ణులు.

టీ. మూలాభావం=జగదుపాదాన కారణమగు మూలమాయ లేనిది (అగుటవల్ల)
ఇందజ్ఞాతం శరీరం=ఈగుర్తెరుగబడెడి శరీరమున్నూ
కిమునాస్తిహి = ఏమియులేదుగదా.

మృత్తు లేనప్పుడు ఘటములును లేనివేకదా యనిభావము

శుద్ధపరిపూర్ణులు

ద్వి. టీ. మూలభావం=ఆధారములేదు(సృష్టికిపూర్వము సర్వముశూన్యము)

ఇదంజ్ఞాతం శరీరం=ఈగుర్తెరిగే శరీరమున్నా

కిమునాస్తిహి = లేనేలేదు గదా.

తా. ఏమీలేదు కనుక, సృష్టిలేదు, శరీరములేదు గుర్తెరుగుటలేదు. అనిభావము.

ఈ పై యర్థమువల్ల దేహవిలక్షణమైన సాక్షిని వీరు అంగీకరించుటలేదని యేర్పడుచున్నది. ఈ విధమున వీరిచే"ప్రజ్ఞానంబ్రహ్మ" యను వేదాంతుల మహావాక్యమునకు పూర్వపక్ష ముద్దేశింపబడినది.

పైవీరివాక్యమునకు ప్రథమటీకాకారకులు, జగత్తునకు నుపాదాన కారణమును దేహమునకు గుర్తెరిగెడి సాక్షి నంగీకరించిరి ఇయ్యుదితమపరమసిద్ధాంతమునకు విరోధముగనుండు విషయమై వీరాలోచించనే లేదు. శుద్ధపరిపూర్ణులు పై భావములు తమసిద్ధాంతములకు పూర్వపక్షములగుటచే వానినిరాకరించెదరు "వీరు పై మంత్రమునకర్థముగ"కం.కనబడెడు బయులులోపల, గనుగొనలేదయ్యె నెఱుక గావున శూన్యం। బనవలసె దీని

నాకస । మనవలసెను దీనవిశ్వ మాయెనోయప్పా॥ యింతకు వేళ మాయలేదప్పా॥ 79. శు. ని. త. కం. ఏఋకతో వచ్చిన విశ్వము నెఋకతో జనుగాని, నిర్వదీలయలై తె॥ ఇత్యాదివాక్యములద్వారా లేనెఋకే యీ విధముగఁ దోచుచున్నదని చెప్పు చున్నారు.

మూ. స్వప్నే ప్రతీయమానాని, రూపాణి యథాతథా.

ప. స్వప్నే-ప్రతీయమానాని-రూపాణి-యథా-తథా.

టీ. స్వప్నే = కలయందు

ప్రతీయమానాని=చూడబడుచున్న

రూపాణి = ఆకారాదులు

యథా = ఎట్లో

తథా = అట్లు

తా. జగత్తు స్వప్నమునందలి పదార్థములవలె మూలములేకనే తోచుచున్నదని భావము.

ఈ పైమంత్రములచేత, "బ్రహ్మవిశ్వద్వయంముధ్యా" యని వీరిచే దృఢ పరుచబడుచున్నది. చతుర్విధ మహావాక్యముల నిరసించి పై మంత్రత్రియమువల్ల అంతా ఉత్తది ఏమి లేదు అనగాసర్వం శూన్యమని వీరిచే సిద్ధాంతముచేయబడినది.

బౌద్ధమతము ప్రపంచములోని గొప్పమతములగు క్రైస్తవ, మహమ్మదీయ, హిందూమతముల జోలిన నొకమతము దాని జన్మభూమియగు భరతఖండమునుండి నిర్మూలింప బడిన

ప్పటికిని ప్రస్తుత మండి యాసియాఖండమునకు జెందిన చీనా, జపానాదిదేశములనధిక సంఖ్యాకులచే నవలంభింపబడుచున్నది. ఈ మతమును స్థాపించిన మహనీయులు బుద్ధదేవులు. వీరాకాలమున మనదేశములో నొక భాగము నేలిన క్షత్రియ రాజశేఖరుడును శాక్యవంశమునకు జెందిన శుద్ధోదన మహారాజు గారి పుత్రులు వీరు ఆకాలమున ప్రబలియుండిన యజ్ఞయాగాదిరూప కమగు హింసాదులను, జరా, రోగ, మరణేత్యాది, మానవ కష్ట పరంపరలజూచి, తన్నివారణార్థమై నొక క్రొత్తమార్గముం జిరకాలమున న్వేషించి, బోధించిరి. ఇయ్యదియె బౌద్ధమతము. ఇది వీరికాలములోనే విశేష వ్యాప్తినిం జెంది, మహోత్కృష్టదశకు వచ్చినది. వీరి తద నంతరముంగూడ నది మనదేశమున నొక వేయి సంవత్సరములుండన ప్రాబల్యమును పోషించుకొని నది అయిన ప్రస్తుత కాలమున నీమత సూచకములగు,శిథిలీభూతములగు, చైతన్యములను స్థూపములనుండప్ప నామతము మన దేశమున బొత్తిగ లేదనదగు స్థితికి వచ్చినది మహోత్కృష్ట దశను తులదూగినట్టి మతము మన దేశమున రూపుమాపబడుటకుంగల మూలాకారణముల నారయుట మా ప్రస్తుత కర్తవ్యముగాదు. అయిన నీ మతమునకు పైన ప్రస్తాపించబడిన పరిపూర్ణమతమునకుం గల తారతమ్య నిర్ధారణార్థ మీ మత సిద్ధాంతచర్య యిచ్చో యప్రస్తుతముగాదని తలంచెదము మీదు మిక్కిలి యట్టి ప్రశంసదే ముఖ్యమని మా యాశయము.

బౌద్ధులందరు పరమసిద్ధాంతమున శూన్యమునే నిర్ధారణ జేయువారయ్యును దన్నిర్ధారణమార్గంబున నాల్గుతెరంగులైరి. ఈ ల్గుతెగలవారిని వారివారికిఁ గల తారతమ్యములఁబైన జర్చించెదము పై నాల్గు తెగలవారు పరస్పర విరోధభావముల గోచరించినను నీ క్రింది విషయముల నందరు సమానులుగ దెలియుచున్నారు. వీరికి సర్వపదార్థములు మూలములేనివి అవి బాహ్యములని యభ్యంతరములని రెండు విధములు. అందు బాహ్యపదార్థంబు లణుసముదాయములు. అవి భూతములని భౌతికములని రెండు విధములు. అభ్యంతర పదార్థములు చిత్తములని చైతన్యములని రెండు విధములు. ఉభయ పదార్థముల వీరందరు స్కంధసముదాయములని నుడువుదురు. ఇవి రూప స్కంధము-విజ్ఞానస్కంధము- వేధనాస్కందము-సంజ్ఞాస్కంనము సంస్కార స్కంధములని యైదు విధంబులు. ఇందు విజ్ఞానస్కందమే యాత్మయనియు, చిత్తమనియు చెప్పుదురు. వీరు నాల్గుభూతములని నుడువుదురు. అహింసాస్తేయ బ్రహ్మచర్యంబుల నందరును నెక్కుడు పట్టుదలతో నాచరించెదరు.

బుద్ధదేవులు తమ మతమును శిష్యులకందరకును నొకే విధముగా బోధించక వారి వారి గ్రాహకశక్తి, బుద్ధికుశలత ననుసరించి యనుగ్రహించిరి ఇట్లుండియు పైనఁజెప్పఁబడినట్లు శిష్యులందరు పరమసిద్ధాంతమున నేకీభవించి సర్వం శూన్య మందురు.

బాహ్యాభ్యంతర పదార్థములు సత్యములని చెప్పఁబడి వానియందు క్షణికత్వమును సాధించి యంత్యమున శూన్యమునే ప్రతిపాదింపబడిన వారు వైభాషికులు.

బాహ్యాభ్యంతర పదార్థములు సత్యములుగ దోచినను నవియాత్మయందు ప్రత్యక్షము లై తద్బలమునఁ బాహ్యమున ప్రత్యక్షములుగ నున్నట్లుఁ దోఁచుచున్నవని. బోధింపబడి, యంత్యమున వాని యందును క్షణికత్వము సాధించి, శూన్యమునే బోధింపబడిన వారు సౌత్రాంతికులు.

అభ్యంతర పదార్థములందుఁ గూడ విజ్ఞానస్కంధముఁ దప్పఁ దక్కినవి, తత్స్కంధము యొక్క యాకార భేదములనియు తుదఁకా విజ్ఞానస్కంధముఁ గూడ క్షణికమనియు, నంత్యమున సర్వం శూన్య మని బోధింపబడినవారు యోగాచారులు. వీరంతరపదార్థము లలో నొక విజ్ఞాన స్కంధము యొక్క వికారములే స్వప్నమునందలి పదార్థములవలె బాహ్యాభ్యంతరములందు దోచుచున్నవేగాని యథార్థమునకు నవియును లేనేలేవనియు వాదించువారు. సర్వం శూన్య మనుదృఢభావనచేఁ గలుగు విజ్ఞానస్కంధ నాశమే వీరిముక్తి.

ప్రథమమునుండియు సర్వంశూన్యమని బోధింపబడిన వారు మాధ్యమికులు. వీరికి బాహ్యాభ్యంతర సర్వ పదార్థము లు సభావములే. పై నలువురిలో వైభాషిక సౌత్రాంతికులధములుగఁ బరిగణింప బడుచున్నారు. వీ రనువాదము చేయదగు గాన కాజాలదు.

అచల పరిపూర్ణుల సిద్ధాంతముల మా మిత్రులు వారిచే వ్రాయబడిన "హితబోధ" యందు విపులముగ జర్చించి యున్నారు. అయిన నద్దాని ప్రశంసయు నిట యావశ్యకముగాన క్లుప్తముగ దాని జర్చించెదము.

శ్లో. సద్రూపం నాస్తి సర్వత్ర చిద్రూపం నాస్తి సర్వదా,
ఆనంద రూపకం నాస్తి అచలం చాస్తి సర్వదా.
సత్-చిత్-ఆనందహితమగు నచల మొకటి గలదని

పై శ్లోకమునకు భావము

శ్లో. జ్ఞానమానం దగం బ్రహ్మ ఉత్యుక్తం మూఢమానసైః,
సత్యజ్ఞాన మనంతంచ మాయా గుణ మిదంశృణు,
ప్రపంచనాస్తి సర్వత్ర నాస్తి తత్కారణంసదా,
బ్రహ్మవిశ్వ ద్వయంమధ్యా ఇతి నిశ్చయ మేవహి.

జ్ఞానము-ఆనందము బ్రహ్మమని మూఢులు నుడవుచున్నారు. సత్యజ్ఞానానంతములు మాయాగుణములు, ప్రపంచము లేదు. దాని కారణము లేదు. బ్రహ్మము విశ్వము ఇవి రెండును మిథ్యయే యని పై శ్లోకమునకు భావము.

పై శ్లోకములబట్టి వీరికి గూడ బాహ్యాభ్యంతర పదార్థములు సర్వమును మిధ్యయె.

(23వ- పదార్థము) వ. "పరిపూర్ణ మొకటి లేని యొకటొకటి యుండు".

పై కందార్థమును బట్టి వీరికిని "లేనెఱుక" యనున దొకటికలదు గాని వాస్తవస్థితిలో నదియును లేనేలేదు. కావున నే యది "లేనిఎఱుక" దాని వికారములగు నామ రూపములు స్వప్న ములందలి పదార్థములవలె దోచుచున్నవి గాని యదార్థముగ లేనేలేవు.

(92-వ కందార్థము) ప. "లేనెఱుక బయలు లోపలఁ। దానై తన కేరుపడిన తనమూలమునే। తానెఱుఁకగ దలచిన ప్పుడు। తానే లేకుండు దృష్టాంతము వినుమిచట। గలఁ దోఁచదే తనకై తానెచటఁ। దానై తోఁచిన కల తన మేల్కొగనఁ బోతే। తానేతనకు లేదు."

సర్వాభావ లక్షణములు గల పరిపూర్ణమనునది మరి యొకటి గలదు దీనికే అచలమని నామాంతరముగలదు. ఇయ్యది సత్-చిత్-ఆనందరహితమని పైన జెప్పియున్నాము.

శ్లో. సర్వశూన్యత్వాత్ సర్వశూన్యమితి దృఢనిశ్చయ మేవ విచారస్య ఫలమ్. (అచలగ్రంథము).

సర్వము శూన్యమైయుండుటఁబట్టి సర్వము శూన్యమని బాగుగఁ తెలిసికొనుటయే విచారము యొక్క ఫలము, అని భావము. పై వృధముగఁ దెలిసికొనుట చేఁగలుగు నెఱుక నాశమే వీరి ముక్తి. ముక్తి కాదు నాశము.

ఈ యచలబోధకు మూలపురుషుఁడగు శివరామదీక్షితుల వారే యీ బోధయొక్క యుత్కృష్టతనుఁ దమ గ్రంథమున నొకచోనీ క్రిందశ్లోకమున వెల్లడించియున్నారు.

శ్లో॥ శూన్యజ్ఞానాదిసంకల్పే శూన్యం సర్వార్థసాధకం,
ఏకభావము వేతస్య కథం జ్ఞానస్యసంభవః,
ఆదౌ అంత్యేచమధ్యేచ శూన్యం సర్వత్రసర్వదా,
కింవాపశ్రినా మంకింజ్ఞేయం కింవా జ్ఞానస్యసాధనం,
అద్వైత బోధనిర్ధూతం అవజ్ఞానసగోచరం,
సర్వభ్రాంతి విరాహిత్యం పూర్ణ బోధోవశిష్యతే.
వ. శి. పుట 133.

అలచ పరిపూర్ణుల బోధను పూర్ణముగఁ దెలిసికొనుట యందు దోడ్పడునను నమ్మకమున వారి గ్రంథములలోని ప్రకరణముల నిందుఁ బొందుపరచుచున్నాము.

1. అధ్యారోపాపవాద నిరసనము
2. సచ్చిదానంద నిరసనము
3. జీవేశ్వర కూటస్థబ్రహ్మ నిరసనము
4. ఎఱుక దేహ వైలక్షణ నిరసనము
5. చైతన్య నిరసనము
6. కర్మ, ధర్మ నిరసనము
7. వర్ణాశ్రమాచార నిరసనము
8. కారణరహితము
9. అహంకార నిరసనము
10. క్షేత్ర క్షేత్రజ్ఞ ప్రకృతిద్వయ నిరసనము
11. ధర్మా ధర్మ నిరసనము
12. భావా భావ నిరసనము

ఇంకను నిట్టి ప్రకరణము లెన్నియేని వీరి సిద్ధాంత గ్రంథములందు గలవు వానిలో ముఖ్యమైన వాని మాత్రముఁబేర్కొంటిమి వీరి మూలగ్రంథ స్థలములగు వాక్యరత్నములు వీరి బోధను కరతలామలకముగా విపులముఁ జేయుచున్నవి. వానిన న్నింటిఁ జర్చించ గ్రంథ విస్తరముఁజేయుగాన వానిలో నాయక మణులనదగు వానిలోఁ గొన్నింటి నిటఁజర్చించెదము ఇవి సులభమైనభాషను వ్రాయబడియున్నవి గాన, వాని భావములు సుగ్రాహ్యములగునను నమ్మకముతో వానిఁజదువరులకే వదలుచున్నాము.

1. ఆత్మయనగా లేనెఱుక.

2. ద్వైతాద్వైతములతోటి పరోక్షాపరోక్షములుపోయెను.

3. ఒక చైతన్యము నశిస్తూయుంటె మరియొక చైతన్యము పుట్టుచున్నది.

4. తత్వమస్యాది విహీనాత్మా అయంమాత్మాత్వభావతః, ప్రజ్ఞానవాక్య హీనాత్మా, అహం బ్రహ్మస్మివర్జితం.

5. శూన్య పూర్ణద్వయంనహి.

6. భావాభావం అభావం, అభావాభావం భావం. కావున రెండులేదు.

7. తానేలేదు. తత్వమస్యాదులు తలచరాదు. వేద శాస్త్రములు వెదకనేరాదు.

8. దేహి దేహములకు భేదమేలేదు.

9. నిరాకార, సాకారములకు భేదములేదు.

10. తానసనే తెరలేకపోవును, అదిపోతె అంతా అభావుడు అనుమానంలేదు.

11. తాను లేక అచలస్థితికలవాడై యుంటాడు.

ఇంతట శూన్యవాదులగు బౌద్ధులకును సర్వాభావల క్షణ విలసిత యచల పరిపూర్ణవాదులగు నచల పరిపూర్ణుల కునుగల తారతమ్యముల నరయుటకై వారి వీరిసిద్ధాంత ముల నొకచో గూర్చెదము. ఫలితము ను జదువరులకు వదలె దము. వైభాషిక సౌత్రాంతికులను వాదముం జేయు కొణాదుల గాన వారి ప్రశంస మనకిచ్చట యనావశ్యము. ఇక యోగా చార మాధ్యమికుల విషయమై విచారించెదము ఈ యోగా చారులనే విజ్ఞాన వాదులని గూడ నుడువుచున్నారు. బౌద్ధులు సర్వం శూన్యమందురు.

శుద్ధపరిపూర్ణులు : ఉన్నదనరానిది లేదనరానిది సత్ చిత్ ఆనం దరహితమై సర్వత్ర సర్వదా శూన్యమగు పరి పూర్ణ మున్నదందురు.

యోగాచారులు : పంచస్కంధములు విజ్ఞానస్కంధము యొక్క వికారములే యవి స్వప్నమందలి పదార్థము లవలె గోచరించుచున్నవని తుద కవి కూడ క్షణికమనుచున్నారు.

పరిపూర్ణులు : సర్వపదార్థములు లేనెఱుక యొక్క వికారము లు, అవి స్వప్నమునందలి పదార్థములవలె

మూలములేక గోచరించుచున్నవి. వాస్తవమున లేనెఱుకయు లేనేలేదు. అది పుట్టనే లేదందురు.

యోగాచారులు : క్షణికమగు విజ్ఞానస్కంధనాశమె వీరిముక్తి.

పరిపూర్ణులు : లేనెఱుక నాశమె వీరికినిముక్తి.

మాధ్యమికులు : సర్వం శూన్యమందురు.

పరిపూర్ణులు : సర్వశూన్యలక్షణవిలసితమైనపరిపూర్ణమందురు

బౌద్ధులు : శూన్యతత్వమును సత్ కాదు, అసత్ కాదు, సదసత్ కాదు. సదసత్ రహితముకాదు అస తుచ్ఛ అందురు.

పరిపూర్ణులు : తమ పరిపూర్ణము. సత్‌రహితం, అసత్‌రహితం, సదసద్రహితం, భావాభావరహితం, ఆది మధ్యాంతములందునుశూన్యమనివర్ణించుచున్నారు

సర్వం శూన్యమనుటలో మాధ్యమికులకును వీరికిని ఎఱుక వాదము చేయుటలో విజ్ఞానవాదులగు యోగాచారులకును వీరికిని నామకల్పనయందు భేదమేగాని భావమున నేమాత్రము భేదములేదని యేర్పడుచున్నది. పరస్పర విరుద్ధ ధర్మముల వెలసిన తత్వముల నిరూపించుటయందు. జైనసప్తభంగి న్యాయమును వీరు యథాక్రమముగ స్వీకరించినట్లును దెలియుచున్నది. ఇట్లుండియు వీరికిని బౌద్ధులకు కొన్ని భేదములు గోచరించుచున్నవి

బౌద్ధులు : పరమసిద్ధాంతమున సర్వము శూన్యమన్నను నా శూన్యమైన మున్నదా లేదాయని ప్రశ్నింప బడిన పుడున్నదన లేక నుదాసీనులైరి.

పరిపూర్ణులు: వీరట్లుగాక యున్నదనరానిది, లేదనరానిది, సచ్చిదానందరహితమై అంతా ఉత్తదగు ఏమిత్రేని పరిపూర్ణ మొకటున్నదనిరి

జైనులు పరస్పర విరుద్ధధర్మములుగలపదార్థములు గలవనువారు దీనికి వీరి సప్తభంగిన్యాయమే తార్కాణము. బౌద్ధులు. అహింస, సత్యము, అస్తేయము. బ్రహ్మచర్యము, శమదమాదులు వీని నన్నిటి నెక్కుడు పట్టుదలతో నాచరింతురు

పరిపూర్ణులు : వీ రిట్టివాని నాచరింపరు. ఇవి వీరికి గిట్టనేగిట్టవు. వీరికి కర్మాకర్మలు, ధర్మాధర్మములు, పుణ్య పాపములు లేవు ఇవన్నియు లేనెయుకేయని యందురు.

పై విషయములంబట్టి చూడ వీరు తమ సిద్ధాంత స్థాపనమునకై యోగాచార, మాధ్యమిక బౌద్ధుల సిద్ధాంతముల యథోచితముగ స్వీకరించి భావమునకు విరోధము లేని మార్పులు చేసినట్లు వాచకులకుదోచును గానవీరు ప్రచ్ఛన్నరూపమున నున్న బౌద్ధులని యొప్పుకొనక తప్పదు. అయిన నీ మార్పుల కావశ్యకతయేల గలిగె నందు రేమో? ఇదిగాక వీరి సిద్ధాంత గ్రంథములో నున్నారని యద్వైతుడవుగావద్దు. లేదని శూన్యవాదివిగావద్దు అని శిష్యులకు దెలిపి యున్నారు. పై మార్పు

లకుఁ పై వాక్యమునకునుఁ గారణము, దమ్ము శూన్యవాదులగు బౌదులుగా మతాంతరులు పరిగణింప కుండుటకును, వేదాంత ప్రియులగు పామరజనులు దమ వేషభాషలజూచి వేదాంతు లగ లెక్కించి దమ వా గురులంబడ జేసికొనుట కనియే మా యుద్దేశము.

వీరు వేదాంతుల ననుగమించునట్లు దోవజేయుచుండుట వలన, వీరికిని వారికి నేమైన సంబంధమున్నదేమో విచారించె దము.

అద్వైతవేదాంతులు : వేదములను ప్రమాణముగా నంగీక రింతురు.

శుద్ధ పరిపూర్ణులు : నిరాకరింతురు.

అద్వైతవేదాంతులు : దేనిని సచ్చిదానందమని, జగదుపాదాన నిమిత్తకారణమని నిర్దేశించిరో దానిని,

శుద్ధ పరిపూర్ణులు : వీరు "లేనెఱుకయని"మాయయని నుడు వుచున్నారు.

వేదాంతులు ; అచలము, పరిపూర్ణము బ్రహ్మ లక్షణ ములని జెప్పిరి.

శుద్ధ పరిపూర్ణులు : వీరు లక్ష్యమగు బ్రహ్మము నిరాకరించి తల్లక్షణములగు నచల, పరిపూర్ణముల సర్వశూన్య లక్షణములుగఁ జెప్పి దానికే

పరిపూర్ణము, అచలము, అని నామకరణ మొనర్చిరి.

వీరిలో పరిపూర్ణులు నిర్వికల్ప సమాధియందు మనో బుద్ధీంద్రియ సంఘాతములేనందున బ్రహ్మమున్నదని యెట్లు నిర్ధారణచేయ వీలు కలుగునని వేదాంతుల నధిక్షేపించుచున్నారు. నిర్వికల్ప సమాధ్యనుభవాభావమే వీరి కిట్లు సంశయ మనస్కులగాజేసి పై విధముగు నసంభవ ప్రశ్నమున కవకాశము గలుగజేసినది. ఈ పరిపూర్ణ మార్గాముయాయు లందరునుందమతత్వము నచలము చలింపనిది. పరిపూర్ణము అంతయు నిండినదియని వర్ణించి నద్దానినిఁగొన్ని చోట్ల నున్నదని కొన్ని చోట్ల లేదని. మఱికొన్ని చోటుల నున్నది లేదనరానిదనిఁజెప్పి తుదకు సర్వశూన్యమని నిర్వచించి ఉపాదురవస్థల పాలైరి. వీరి సిద్ధాంతములు ప్రచ్ఛన్న రూపమున నుండి బౌద్ధసిద్ధాంతములయ్యును దాని నొప్పుకొనుట కొడబడక, నద్వైత సిద్ధాంతములకుఁ బూర్వపక్షముఁ జెప్పి తన్మార్గానుయాయుల వేషభాషల ననుకరించి వారి సిద్ధాంత స్థానమునఁదమ సిద్ధాంతముల నవియే యనియు వానికన్న నుత్కృష్టములనియుఁబోధించి వేదాంతుల సాకారులని సచ్చిదానందులనియుఁ దమ్ము పరిపూర్ణులు లేకయకలులనియు వ్యవహరించుకొనుచు వారికన్నందమయందొక సాధికంతఁగల్పించికొనిసామాన్యదృష్టికి నద్వైత వేదాంతులకంటె నధికులుగను, బౌద్ధవ్యతిరేకులవలెను నగుపడుచున్నారుగాని సూక్ష్మముగా విచారింప వీరు వేదాంతులకు ప్రత్యక్ష విరోధులును, శూన్యవాదులగు బౌద్ధుల యపరరూపులనియునుఁ గోచరింపక మానదు

తాము నిజస్వరూపమున బౌద్ధులయ్యు వేదాంతులవలెను, వేదాంతులన్న నధికులుగను గణింప బడుటకయి తమ తమ గ్రంథములలో నసంఖ్యాకము లగు పాటు లెన్నియేనిం బడిరి. ప్రథమమున వీరికి వేదాంతుల వేదాదులయందు బ్రమాణ బుద్ధి లేదు. తమకు వేరైన వేదముండునట్లునుఁ జెప్పియుండ లేదు కావున వీరు వేదాంతు లెట్లయిరో వీరె చెప్పవలసియున్న ది. ఇంతియగాక, వేదాంతములగు నుపనిషత్తులు సచ్చిదానంద తత్త్వమునుఁ బ్రతిపాదించుచున్నవి. వీరి సిద్ధాంతగ్రంథముల న్నసో యుపనిషత్తును నందలి సిద్ధాంతములను దూషించి,శూన్య మునే ప్రతిపాదించుచున్నవి. కావున నవి చెప్పునది యేమియు లేదు. పరులు నేర్చుకొనునది యేమియును లేదు. ఇదిగాక వీరు వేదాంతులకంటె నధికుల మందు రేని వీరి సిద్ధాంతమున కాధారమగు మూలగ్రంథములెవ్వి? సిద్ధాంతము లెవ్వి? వానిని వీ రెందుండి సంగ్రహించిరి వాని నాచరించుటవల్ల గలుగు ఫలితమేమి మొదలగు నీ సంగతులు తెలుప వలశిన వారగుదురు.

తమ మతమునకు మూలగ్రంథముగ నసంతోపనిష త్తను దాని నుడివిరి నీ యుపనిషత్తు ఏశ్రుతికిఁ జెందినది దానిని వీరు అందు చెప్పియుండలేదు. సర్వము శూన్యమైన దనంతము కాని యంతముగాని యెట్లైనది? ఆ గ్రంథముననే, "సత్యజ్ఞాన మనంతంచ మాయాగుణ మిదం శృణు" అనినుడివి యున్నారు. అట్లైన నీ యసంతోపనిషత్తునందు చెప్పబడు పర

పూర్ణ తత్వమున్నూ అసత్ జడ దుఃఖాత్మకమగు మాయాగుణమైనదేనా? ఇదియునుంగాక, వీరి మతగ్రంథము లందచ్చటచ్చట శృతి ప్రమాణమని, స్వరవిహీనమై వ్యాకరణ దోషయుక్తమగు సంస్కృత ముక్కలం గొన్నింటినిముదుపుచున్నారు. అట్టివాని వీ రెందుండి సంగ్రహించిరి? వేదాంతశాస్త్ర ప్రతిపాదితమగుబ్రహ్మము మొదలు సర్వమును వీరు లేనెఱుకయందిమిడియున్నదని జెప్పుచున్నారుకదా? అట్లైన వీరి సిద్ధాంత గ్రంథములు వీరి గురుపరంపరలు,వీరిశిష్యబృందములును సర్వమును లేనెఱుకలోనే కదా యిమిడియుండవలయును? అయిన వీరి బోధవలన, లేనియెఱుక, లేనెఱుకను లేనె కకు, లేనెఱుకయని బోధించుచున్నదనిగదా నిష్పన్న మగుచున్నది. ఇట్టిదియెట్లు సంభవమో వీరే నిర్ణయింతురుగాక !

బౌద్ధమత స్థాపనాచార్యుండగు బుద్ధదేవుని నిర్యాణానంతర మాతని మతమశోక కనిష్కాది రాజన్యుల బోషణముచే నార్యావర్తంబునను, అంధ్రావనీశులచే దక్షిణాత్యదేశంబులను వ్యాపింపంజేయబడి మహోత్కృష్టదశను గాంచినది తర్వాతం గొన్ని వత్సరంబులకు దానిం బోషించురాజులు భారతభూమియం దగ్గరి మీదు మిక్కిలి వారు బ్రాహ్మణమతావలంబులై యా మతమునకు విముఖులైరి. దానంజేసి యది తొల్లింటి మహోన్నతదశను నిలుపుకొనలేకపోయెను. అయినను వన్నె దఱిగి గూడ కొన్ని సంవత్సరములు మన దేశమున నది వెలశినది. ప్రాయోపవేశముం జేసినదానిం బ్రాహ్మణ మతావలంబులు, నిర్జీవముంజేయ నమకట్టి తదనుగుణముగ దానిలోని

లోపముల ముఖ్యముగ నిరీశ్వరవాదము (శూన్యవాదము) లోకమున కెత్తిచాటిరి. దానంజేసి జన సామాన్యముగూడ దాని నంగీకరింపరైరి. ఇటులుండ నార్యావర్తంబున కుమరిల భట్టాఖ్యుండు పూర్వమీమాంస మతము బోధించి, బౌద్ధులుగావించిన వేదనిరసనము బాపి, వేదముల నుద్ధరించి బౌద్ధమతక్షీణతకు గారకుడయ్యెను అంచుమించుగ నదేసమయమున దక్షిణాపథమున నద్వైత మతప్రతిష్ఠాపనా చార్యుడగు శంకరు లుద్భవించి, తమ మతమునా సేతుశీత నగస్థదేశమున తమదిగ్విజయ యాత్రచే వ్యాపింపజేసి పండిత జనుల నీ మతమునకు విముఖులఁగాఁ జేసిరి అవలి పురాణ వాఙ్మయ భాషాంతరీకరణము సామాన్యజనుల నాకర్షించి పై మతక్షీణతకుఁ గారణమైనది.

ఇప్పుడీ యచల పరిపూర్ణుల సిద్ధాంతముల నామూలాగ్రముగ విచారింప, నవి యథామూలముగ బౌద్ధ సిద్ధాంతములు కాకపోయినను, దేశకాల పరిస్థిత్యనుకూల పురస్సరమైన భాషాభేద భేదయుక్తములైననూ సిద్ధాంతములనియు అప్పటికి శేషించియుండిన బౌద్ధులు పామర జనాకర్షణకు నై యిట్లు కల్పించి యుండవచ్చుననియు యేరికైన దెలియక మానవు. పరమసిద్ధాంతమున వీరు బౌద్ధులవలె సర్వంశూన్యమనుటకు బదులు సర్వంపరిపూర్ణమనిరి. ఇయ్యది శూన్యమునకుఁ జేసిన నామకల్పనయేగాని మరి యేమియుఁగాదు. యోగాచారుల విజ్ఞానస్కంధమునే వీరు లేనెఱుకయని భాషాభేదముఁగావించిరి

ఇదిగాక వీరిలో గొందఱు బౌద్ధులవలెగాక తమ్ము వేదాంతులని వ్యవహరించుకొనుచున్నారు. వేదాదుల ప్రామాణ్యబుద్ధిలేని వీ రెట్లు వేదాంతులైరో వీరికేయెఱుక! వీరికి కర్మాకర్మలు, ధర్మాధర్మములు, పాపపుణ్య విచక్షణలు లేవట!! కావుననే వీరు బౌద్ధుల సత్య అస్తేయ, అహింస, బ్రహ్మచర్యాదుల వదలివేసిసర్వ నైతిక మార్గములకుగూడ దూరస్థులైరి. సాధారణ సమయములందే గాక గురుపూజ, అరాధనాది పవిత్ర కార్యములందు సైతము వీరి అచారములను జూచినవారికి పై సందర్భములు స్పష్టముగా తెలియకబోవు. వీరందరు గృహస్థులేగనుక బ్రహ్మచర్యమను మాటయే లేదు.

పై విషయములంబట్టి చూడ, నీయుచలమతము వేదాంత సిద్ధాంత విజృంభణమువలన ముఖ్యభాగంబులు సాగరముంజేర నవసిష్టంబులు, నప్రధానంబులగు భాగంబులు నూతనదేశకాల పరిస్థితులను జేదోడుగ గైకొని ముఖ్యముగ మన యాంధ్రదేశమున, ప్రచ్ఛన్నరూపమున వెలసిన బౌద్ధమతమేయని, నిక్కముగ జెప్పనగును. ఇట్లు ప్రచ్ఛన్నరూపమునను వేదాంత మార్గీయుల వేషభాషాదుల నవి చిగురెత్తుటకుఁగారణము లేకపోలేదు తన స్వస్వరూపమున వెడలిన నితరవేదాంత మతంబులవలని యాక్షేపణ భయంబును అహింస, సత్యాస్తేయ బ్రహ్మచర్యాది నైతిక మార్గావలంబున, విశేష జనాకర్షణా భావంబురుఁదాని కీఁదోచినవి, కావున నది సర్వ జనాకర్షణ, సర్వజన సులభాచ

రణ యోగ్యంబుగ, సర్వనైతిక మార్గవిహీనమై వెలయుచున్నది. పైననీ మారస్థులకు వర్ణాశ్రమంబులులేవు. ఈ సాంఘిక సంస్కారము వీరి పూర్వరూపమునకు జెందినదే. కర్మాకర్మ పాప పుణ్య వివక్షత లేక పోవుట మాత్రము వీరి ప్రస్తుతరూపమునకు జెందిన నవీనపు టేర్పాటని మా యుద్దేశము, వీరి యుద్గ్రంథములన్నియు వ్యాకరణ శాస్త్రవిహిత, శిష్ట వాఙ్మయమున గాక కేవల గ్రామ్యభాషను వ్రాయబడియుండుట జూడ. నవిపామరులకు సులభముగ గ్రాహ్యమగుటకని మేము దలంచెదము. ఈ మార్గానుయాయుల ప్రచారకులు విద్యాగంధ విహీనులగు స్త్రీలన పామరజనంబులకు తమ బోధ నతిరహస్యముగను నతిసులభముగను బోధించగలుగుటకు వీరికియుక్తాయుక్త విచక్షణజ్ఞానము లేకపోవుటచేత ననియే మే మూహించెదము. ఇది యునుగాక నీ యుపదేశములను బైలుపరచుట, విమర్శించుట మొదలగునవి గురుద్రోహములనియు, గురువుగాది బోధించినను దానినధిక్షేపింపక. వారియాజ్ఞలనుమీరకయుండునట్టివారే గురుపుత్రిక లేకగురుపుత్రికలనియెన్నబడుదురని, చెప్పుటయుగూడ, శిష్యులు దమ బోధలోనిదప్పొప్పులరయక, యథాబోధకముగ వానిని స్వీకరింప వలయునను కోరికతోననియే మా యభిప్రాయము. ఇంకను వీరు, మోక్షార్థులై, దమ్ము, మోక్షమార్గ దర్శకులని, వేషభాషలజూచి మోసబోయి, యాశ్రయించిన వారికి, మోక్షరహితము. మోక్షావేక్షరహితమైనబోధ నొకదానిని

మెడకుగట్టి, యదియె మోక్షదాయకమని సాహసించిచెప్పుట జూడం నెట్టికఠినులకైనను జాలిపుట్టకమానదు ఇట్టి యదృష్ట పూర్వమగు వన్యాయము జరుగుచుండఁదానింజూచి యూర కుండుట గొప్ప యధర్మమని మా యుద్దేశము. కావుననే మా యీ ప్రస్తుత కర్తవ్యము. ఈ మార్గానుయాయు లితర,మతాం తరులవలె, తమ సిద్ధాంతమును నిజస్థితిని బోధించుచుండిన, మాకు వీరితో బనిలేక పోయెడిది. అట్లుగాక వీరు వేదాంతముం చేర, వేదాంత నామానర్హమైన తమ సిద్ధాంతమును బోధించుట మమ్మీకార్యమునకుఁ బురికొల్పినది. కావుననే వీరి నింతదూర ము విమర్శించితిమి. ఇక నొకమాటతో విరమించుచున్నాము.

మోక్షార్థులారా ! వీరికి బంధమోక్షములు రెండును లేవు. వీరునులేరు. కనుక వీరి నాశ్రయించిన మీజన్మాశయమును మీ రనుదిన మర్థించునదియు నైన మోక్షమునుఁ బొందజాలరు వీరు వేషభాష లెట్లున్నను వీరు ప్రచ్ఛన్నులై కాదుకాదు, పతి తులై యుండు బౌద్ధులేగాని వేదాంతులు ఎంతమాత్రము కారు. ఇంచుక వీరి సిద్ధాంతములను విమర్శించితిరేని పై విషయము మీకే బోధపడగలదు.కావున వీరిని వేదాంత ప్రత్యర్థులగు పతిత బౌద్ధులని దెలిసికొనుడు.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

ఓం తత్సద్బ్రహ్మార్పణమస్తు.

అచల బోధ ప్రియులారా !

శ్రీ శివరామ దీక్షితుల వారి ధార మగు అచల బోధను మా నుండి పొంది సంతృప్తులు కండి. ఎన్నో సంవత్సరాలుగా అచల బోధలో వైదిక మతాన్ని కలిపి వేసినందు వలన అటు అచల బోధను కోరిన వారికి గాని పునర్జన్మరాని మోక్షాన్ని పొందాలని ఆశించిన హిందువులకుగాని ప్రయోజనం లేకుండా పోతున్నది

మేము శ్రీ శివరామ దీక్షిత అచల బోధ–వాసుదేవశాఖను ఏర్పాటు జేసినాము. ఇందులో అచల బోధను ఉన్నదున్నట్లు ప్రచారం చేసి అచల బోధ సిద్ధాంతాన్ని సంరక్షణ చేయడం, దానితో పాటు హిందువుల మత విశ్వాసాలను దూరం చేయకుండా పూర్తిగా వైదిక మతాన్ని కాపాడటం కూడా మా కర్తవ్యంగా భావించినాము దీని వలన మా వాసుదేవ శాఖలో చేరినవారు తద్వారా జ్ఞానం వృద్ధి చెంది వైదిక మోక్షం పొందగలరని ఆత్మీయునిగా మీకు విజ్ఞప్తి చేయుచున్నాను సత్యాన్ని గుర్తించండి.

ధర్మోరక్షతి – రక్షితః

—వడ్డేపల్లి వాసుదేవరావు



ధనలక్ష్మి ప్రింటింగ్ ప్రెస్, (రాధికా థియేటర్ ప్రక్కన) వరంగల్ 2